

నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

## రామానుజాచార్యుల సేవలు మరువలేనివి

- మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 5: రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యుల సేవలు మరువలేనివని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామానుజాచార్యులు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండలి చైర్మన్, ఎమ్మెల్యే ఆదివారం పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు సామాజి సేవలో రామానుజాచార్యులు అందించిన సేవలు ఎనలేనివన్నారు. ఆయనతో మకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన దహనసంస్కారాల్లో పాల్గొని పాడెను మోసారు. వారి వెంట కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, నాయకుల జొన్నలగడ్డ రంగారెడ్డి, కర్నాటి రమేశ్, గుడిపాటి సైదులుబాబు ఉన్నారు.

### చర్చి నిర్మాణానికి విరాళం

మాడ్గులపల్లి, నవంబర్ 5 : మండలంలోని కల్వలపాలెంలో చర్చి నిర్మాణానికి ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు ఆదివారం లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. దాంతో పాటు బొమ్మకల్ చర్చి ప్రహరీ నిర్మాణానికి రూ.8వేలు, గ్రామంలో నిర్మించనున్న సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి రూ.30 వేలు, భీమనపల్లి సీతారామాంజనేయస్వామి దేవాయానికి, బొడ్రాయి ప్రతిష్ఠ కోసం రూ.20 వేలను అందించారు. చర్చి ఫాదర్ రేవ, నకరేకంటి హరిబాబు, నాయకులు కేసాని పూర్ణయ్య, జగన్, వెంకన్న ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED BDS DOCTORS**
కోదాడ, హుజూర్‌నగర్, జగ్గయ్యపేటలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. వివరాలకు సంప్ర||9966108455 & 9160782031.
NLG-

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**
★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**
★DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# వర్షాభావంలోనూ జలసిరులు

- చెక్‌డ్యామ్‌తో భూగర్భ జలాలు పెంపు
- పాలేరు, మూసీ వాగులపై రూ.3 కోట్లతో చెక్‌డ్యాంల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

వేములపల్లి, నవంబర్ 5: ఈ సంవత్సరం వానకాలంలో సరైన వర్షాలు కురువలేదు. అయినా వేములపల్లి మండలంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నాయి. రైతులు బోరు బావుల కింద పంటలు సాగు చేసుకుంటున్నారు. మండలంలోని మూసీ, పాలేరు వాగులపై రూ.3కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన చెక్‌డ్యామ్‌తో ఈ అద్భుతం సాధ్యమైంది. కరువులోనూ జలసిరులు పారుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పాలేరు వాగుపై

వేములపల్లి మండలంలోని పాలేరువాగుపై ఎన్నిమిది చెక్‌డ్యామ్‌లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దాంతో పాటు పనులు కూడా వేగంగా సాగేలా ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఐదు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పూర్తికాగా మరో మూడు చెక్‌డ్యామ్‌లు నిర్మాణంలో ఉన్నాయి. దాంతోపాటు సూర్యాపేట మండలం యండ్లపల్లి నుంచి పెన్‌పహాడ్ మండలం నారాయణగూడెం వరకు మూసీనదిపై 12 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టగా అన్నీ పూర్తయ్యాయి. దాంతో పాటు హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలో మరో నాలుగు చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తున్నారు. ఒక్కో చెక్‌డ్యామ్ ఎనిమిదిన్నర అడుగుల ఎత్తు మేరకు నిర్మించారు. దాంతో ఆయా గ్రామాల పరిధిలో భూగర్భజలాలు భారీగా పెరిగాయి. ఫలితంగా గతంలో నీటి వసతి లేక ఇబ్బందులు పడ్డ రైతులు ప్రస్తుతం బోరు బావుల్లో పుష్కలంగా నీరు ఉండడంతో సాగు పనులు చేపట్టారు. దాంతో పాటు చెక్ డ్యామ్ వద్ద నీరు నిల్వ ఉండి చేపటు పుష్కలంగా లభిస్తుండడంతో మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తున్నది. వర్షాభావ పరిస్థితుల్లోనూ చెక్ డ్యామ్‌ల కారణంగా నీటి కొరత లేకుండా పోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నీటితో కళకళలాడుతున్న మూసీవాగుపై రావులపెంట వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్

### చెక్‌డ్యామ్‌లతో నీటికష్టాలు తీరాయి



రాష్ట్ర ప్రభుత్వం మూసీ, పాలేరు వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో మా గ్రామంలో భూ గర్భజలాలు పెరిగి సాగు, తాగునీటి కష్టాలు తీరాయి. దాంతో పాటు చెక్‌డ్యామ్‌ల పరిధిలో నిల్వ ఉన్న నీటిలో చేపల వేట ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల ఫలితంగా వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా తమ పనులు చేసుకుంటున్నారు.

–అంకెపాక రాజు, సర్పంచ్, సల్కునూరు



విలేకరులతో మాట్లాడుతున్న చొక్కారావు

## పేదలకు అండగా నిలుస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలి

- ఆల్ ఇండియా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి చొక్కారావు

మిర్యాలగూడ, నవంబర్ 5 : రాష్ట్రంలో పేదలు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి అన్నివర్గాల ప్రజలు అండగా నిలువాలని ఆల్ ఇండియా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి చొక్కారావు కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.2016, దివ్యాంగులకు రూ.4016 పింఛన్ అందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లు పోరాటం చేసిన ఉద్యమ సారధి కేసీఆర్‌కే రెండు పర్యాయాలు ప్రజలు పట్టం కట్టారని, ఆయన సారథ్యంలో పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణను నేడు సంక్షేమం, అభివృద్ధిరంగాల్లో శరవేగంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. రాబోయే ఎన్నికల్లో వివిధ పార్టీలు వచ్చి పనికిమాలిన మాటలు చెబుతున్నాయని, ప్రజలు వారి మాటలను నమ్మొద్దన్నారు. కేసీఆర్‌నే మరోమారు ముఖ్యమంత్రి అయితే ఇప్పుడున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా కొనసాగుతాయన్నారు. పేదలు, మధ్య తరగతి వారు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ప్రతి ఒక్కరూ సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలువాలని కోరారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

- ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి పాలకుల వివక్ష కారణంగా వెనుకబడిన తెలంగాణను అభివృద్ధి పర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను అభివృద్ధి చేసి నీటి నిల్వను పెంచడం ద్వారా సాగునీటి ఇబ్బందులు తీరాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించి జిల్లా నుంచి ఫ్లోరైడ్ రక్కసిని తరిమికొట్టారన్నారు. అన్ని వర్గాల సంక్షమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రతి గడపకూ చేరాయని వివరించారు. అభివృద్ధిని కొనసాగించేందుకు రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడో మారు ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచ్ మద్దెల శ్రీలతా విక్టర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- ఏఎంసీ డైరెక్టర్ మల్లేశ్‌గౌడ్

వేములపల్లి, నవంబర్ 5: సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కృషితో మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని కొనసాగించాలని ఏఎంసీ డైరెక్టర్ కట్టా మల్లేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు వసతి, మౌలిక వసతులు సమకూరాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును అధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం మాటలను నమ్మి ప్రజలు మోస పోవద్దని సూచించారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశ్‌గౌడ్

### విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

మేళ్లచెర్వు, నవంబర్ 5 : తెలంగాణ విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వారితో సంఘ భవనంలో ఆదివారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి సర్జరీలు అవసరమైన వారికి రిఫర్ చేశారు. సంఘం మండలాధ్యక్షుడు కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.